
కులం, మతం పేరుతో
రాష్ట్రాన్ని
పాడుచేయొద్దు
మీ తప్పుడు ప్రాధాన్యాలపై
ఆత్మపరిశీలన చేసుకోండి
కర్ణాటక కాంగ్రెస్ సర్కార్‌కు
మోహన్‌దాస్ సూచన



› 7


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY 12.1.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 218 ‖ వెల (Price) రూ.6.50


స్వామి వివేకానంద జయంతి

శుక్రవారం, సూర్యోదయం: 6-49, సూర్యాస్తమయం: 5-59. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శిశిర రుతువు పుష్య మాసం శుక్ల పక్షం తిథి: పాడ్యమి పగలు 2-24 వరకు. నక్షత్రం: ఉత్తరాషాఢ పగలు 3-17 వరకు. వర్జ్యం: సాయంత్రం 6-54 నుంచి రాత్రి 8-20 వరకు. రాహుకాలం: ఉదయం 11-00 నుంచి పగలు 12-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 9-03 నుంచి ఉదయం 9-48 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-46 నుంచి పగలు 1-30. అమృతకాలం: ఉదయం 9-31 నుంచి ఉదయం 10-58 వరకు, పునర్ అమృతకాలం: తెల్లవారుజామున 3-29 నుంచి తెల్లవారుజామున 4-55 వరకు.



వియ్ వాంట్ జస్టిస్



హైకోర్టుకు బయోడైవర్సిటీ భూములను కేటాయించడాన్ని నిరసిస్తూ గురువారం వరంగల్‌లో ప్రదర్శన నిర్వహిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

## భగ్గుమన్న విద్యార్థి లోకం

- వర్సిటీ భూములు హైకోర్టుకు ఇవ్వొద్దని డిమాండ్
- జీవో 55 రద్దు చేసేవరకు ఉద్యమిస్తామని స్పష్టం
- అగ్రి యూనివర్సిటీ, ఓయూ పరిధిలో ఆందోళనలు
- నాలుగోరోజూ విద్యార్థి సంఘాల నిరసన దీక్ష
- ఆందోళనకు నాన్ టీచింగ్ ఉద్యోగుల మద్దతు

› 5

అగ్రికల్చర్ వర్సిటీలో ఉన్న మొత్తం చెట్లు **6 లక్షలు**

బయోడైవర్సిటీ పార్కులో.. **2.5 లక్షలు**

కమ్యూనిటీ వృక్షాలు..

**20** రకాలు | **681** వృక్ష జాతులు

**400** పశుపక్ష్యాదుల జీవవైవిధ్య రకాలు

# పచ్చదనంలో చిచ్చు

## 2.5 లక్షల చెట్లపై వేటు!.. 50 కి పైగా జీవ జాతుల బలి!!

- హైకోర్టుకు బయోడైవర్సిటీ భూముల కేటాయింపుతో నష్టం
- ప్రభుత్వ నిర్ణయంతో అరుదైన వృక్ష, జీవజాతులు కనుమరుగు
- దేశంలోనే నాలుగో ఉత్తమ అగ్రి యూనివర్సిటీకి గొడ్డలిపెట్టు
- వ్యవసాయ సంబంధిత కీలక పరిశోధనలపైనా పెను ప్రభావం
- సర్కారు అడుగులపై పరిశోధకులు, పర్యావరణవేత్తల ఆందోళన
- భూముల ధారాదత్తంపై రోజురోజుకూ తీవ్రమవుతున్న ఉద్యమం

హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 11(నమస్తే తెలంగాణ): హైకోర్టు భవన నిర్మాణం కోసం ప్రభుత్వం హరిత మేధం చేస్తున్నది. అరుదైన వృక్షజాతులకు చెందిన 2.5 లక్షల చెట్లను, 50కి పైగా జీవజాతులను బలి చేయనున్నది. సాగు పరిశోధనలకు అవసరమైన వందలాది ఎకరాల్లోని సారవంతమైన, వైవిధ్యమైన నేలలు ఉన్న వ్యవసాయ బయోడైవర్సిటీ భూములను ఉన్నత న్యాయస్థానం నిర్మాణానికి కేటాయించి పర్యావరణానికి తీరని నష్టం చేకూర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్నది. ఐక్యరాజ్య సమితి లాంటి అంతర్జాతీయ సంస్థలు పర్యావరణ సంరక్షణ ధ్యేయంగా అడుగులు వేస్తుండగా.. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం జీవావరణానికి కేంద్రంగా ఉన్న వందల ఎకరాల వ్యవసాయ వర్సిటీ భూములను › 5వ పేజీలో



## స్మార్ట్‌ఫోన్లకు ఇక కాలం చెల్లు!

- పాకెట్‌లో ఇమిడిపోయే 'ర్యాబిట్ ఆర్1'
- ఫోన్, కెమెరా, మ్యూజిక్ సిస్టమ్, ట్యాబ్..
- అన్ని ఫీచర్లు, యాప్ సేవలు ఒకే దగ్గర
- సరికొత్త ఏఐ డివైజ్‌ను తీసుకొచ్చిన 'ర్యాబిట్'
- ఇప్పటికే, పోటీలో దూసుకుపోతున్న ఏఐపిన్

› 7



## మూడో పులేది?

- విషాహారం తిన్న మరో పులి ఎక్కడున్నది?
- దరిగాం అడవుల్లో జల్లెడ పడుతున్న బృందాలు
- అదుపులో ఆరుగురు అనుమానితులు
- పశు కళేబరంపై విషం చల్లిన అనుమానితులు
- 3 పులులు తింటుండగా ఫోన్లలో చిత్రీకరణ
- అధికారుల సీన్ రీ-కన్‌స్ట్రక్షన్‌తో పులుల మృతిపై సంచలన విషయాలు వెలుగులోకి

› 6



## ధార్మికమా? రాజకీయమా?

- సనాతన ధర్మాన్ని అపహాస్యం చేస్తారా?
- ప్రధాని గర్భగుడిలో ప్రతిష్ఠాపన చేస్తుంటే..
- పీఠాధిపతులం బయట చప్పట్లు కొట్టాలా?
- నిర్మాణం పూర్తికాకుండానే ప్రాణప్రతిష్ఠా?
- ఎన్నికల్లో లబ్ధి పొందడానికేనా ఇదంతా?
- శంకరాచార్య పీఠాధిపతుల ఆగ్రహం
- అయోధ్యకు రాబోమంటూ స్పష్టీకరణ

› 7

## పెట్టుబడి సాయం తీరుబడిగా!

- నత్తనడకన రైతుబంధు సాయం పంపిణీ
- మార్చి ఆఖరు నాటికి పూర్తయ్యే అవకాశం
- పలుమార్లు స్పష్టం చేసిన సీఎం రేవంత్
- నెల రోజుల్లో ఎకరమున్నర రైతులకే జమ
- ఇంకా చెల్లించాల్సింది రూ.6,500 కోట్లు › 3
- కేసీఆర్ హయాంలో సంక్రాంతి నాటికే పూర్తి

### ముఖ్యమంత్రి 'అసహాయ' నిధి!

- నిలిచిన సీఎంఆర్‌ఎఫ్ చెల్లింపులు.. పెండింగ్ ఫైళ్లకు కలగని మోక్షం
- కొత్త అర్జీల స్వీకరణకూ నిరాకరణ.. సాయం కోసం ఎదురుచూపు

› 3



గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌ను కలిసిన గూగుల్ వైస్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ బృందం. ఈ సమావేశంలో మంత్రులు శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు

## అమెజాన్ క్రెడిట్ కేటీఆర్‌దే

- నిజాన్ని పసిగట్టిన నెటిజన్లు.. కాంగ్రెస్‌కు కౌంటర్లు
- బీఆర్‌ఎస్ కృషితో ఏడాది కిందటే పెట్టుబడి డీల్
- తమ ప్రభుత్వ ఘనతగా కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం

మూడేండ్ల నాటి ఒప్పందాన్ని తన ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నించి కాంగ్రెస్ భంగపడింది. కేటీఆర్ కృషితో 2020లోనే 20వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఒప్పందం చేసుకున్న అమెజాన్ గతేడాది రూ.36 వేల కోట్లకు దానిని పెంచింది. అయితే దీనిని 'అమెజాన్ కొత్త పెట్టుబడి' అంటూ కాంగ్రెస్ ప్రచారం చేసుకోబోయి బోల్తా పడింది. › 2


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| ₹ 73 | 87 | 158 |
| | Retail Live Bird kg | Skin Less kg |
| | 109 | 180 |

Conditions Apply.
Issued in the interest of consumers




మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశం గురువారం తెలంగాణ భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా తన మనుమరాలు పుట్టినరోజు వేడుకకు రావాలంటూ ఆహ్వానించేందుకు వచ్చిన తెలంగాణ అమరుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మతో కలిసి భోజనం చేస్తున్న కేటీఆర్, హరీశ్ తదితరులు

# నిలబడతాం.. కలబడతాం

## ప్రజల పక్షాన పోరాడుతాం.. కెరటంలా తిరిగిలేస్తాం: కేటీఆర్


- రాజకీయ లబ్ధిని ఆశించకుండా పనిచేశాం
- పదేండ్లలో ప్రజలను క్యూలైన్లలో నిలబెట్టలేదు
- చేసిన పనులు చెప్పుకోవడంలో విఫలమయ్యాం
- ప్రచారంపై ఫోకస్ పెడితే మళ్లీ అధికారం దక్కేది
- పక్కాగా పార్టీ సంస్థాగత నిర్మాణం చేపడతాం
- పార్లమెంట్ ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే
- మహబూబాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ భేటీలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): అధికారంలో ఉన్నప్పుడు ప్రజా ప్రయోజనాలు, ప్రజల సౌకర్యాల కోసమే పనిచేశామని, రాజకీయ ప్రయోజనాల గురించి ఏనాడూ ఆశించలేదని అందువల్లే పార్టీ శ్రేణులు నిరుత్సాహానికి గురయ్యాయని బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు పేర్కొన్నారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో ప్రజలను ఏనాడూ లైన్లలో నిలబెట్టలేదని చెప్పారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ సృష్టించిన అసత్య ప్రచారం ముందు కేసీఆర్ › 2వ పేజీలో

### యాసంగి రైతులకు నీళ్లిస్తరా? ఇయ్యరా?

- వానకాలం ధాన్యం సొమ్మును బోనస్‌తో కలిపి ఇవ్వాలి
- మిర్చి రైతులకు సర్కారు తక్షణమే న్యాయం చేయాలి
- రైతుబంధుపై మంత్రులది తలోమాట: నిరంజన్‌రెడ్డి
- త్వరలోనే ప్రజల మధ్యకు కేసీఆర్: సత్యవతిరాథోడ్

› 2



## కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత

- భారీగా టెక్ ఉద్యోగుల తొలగింపులు › 7
- వందల మందిపై గూగుల్, అమెజాన్ వేటు
- 1,500 మందిని తొలగించనున్న ఫ్లిప్‌కార్ట్!
- 1,800 మందికి యూనిటీ సాఫ్ట్‌వేర్ ఉద్వాసన

## ఐపీఎస్ బదిలీల్లో వివక్ష!

- పలువురికి బాధ్యతలు ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి
- నేటికీ బాధ్యతలు చేపట్టనివారికి మళ్లీ బదిలీ?
- త్వరలోనే మళ్లీ ఐపీఎస్‌ల బదిలీలు

› 6

# నీళ్ల లెక్క.. నిగూఢం!

## తెలంగాణలో పుష్కలంగా తాగునీరు.. అయినా కొయినా నీళ్లెందుకు?

- కావాలనుకొంటే సాగర్, శ్రీశైలం నుంచీ వినియోగించుకొనే అవకాశం
- అయినా కొయినా డ్యాం నుంచి నీళ్ల కోసం మహారాష్ట్రకు తెలంగాణ ప్రతిపాదనలు!
- ఆ 30 టీఎంసీలు మన రాష్ట్రానికి చేరేనా?
- 1,134 కి.మీ. ప్రయాణం.. వయా కర్ణాటక
- ఇప్పటికే కన్నడనాట తీవ్ర కరువు
- ఈ నీళ్లను వాడుకోకుండా ఉంటదా?



తెలంగాణలో తాగడానికి నీళ్లున్నయా.. పుష్కలం!
భూగర్భజలాలు అడుగంటాయా?.. ఆ పరిస్థితే లేదు!
మన ప్రాజెక్టుల నీళ్లు సరిపోవా?.. మస్తుగ సరిపోతయ్!
*మరి ఇంకెందుకు.. మనకు కొయినా నుంచి నీళ్లు?*
*ఎవరి ప్రయోజనాల కోసం? ఎవరి మెప్పు కొరకు?*

హైదరాబాద్, జనవరి 11 (నమస్తే తెలంగాణ): పూర్తిగా అడుగంటే పరిస్థితులు ఉంటే నీటి కోసం ప్రయత్నాలు చేయవచ్చు. ఎంత ఖర్చయినా పెట్టవచ్చు. ఎంత నష్టాన్ని అయినా భరించవచ్చు. ఆ అవసరమే లేకుండా రాష్ట్ర ప్రభుత్వం నీళ్ల కోసం చేస్తున్న ప్రయత్నం అనేక అనుమానాలకు తావిస్తున్నది. ఏకంగా 1,134 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొయినా డ్యామ్ › 2వ పేజీలో



## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు ఖరారు?

- ఎమ్మెల్యే కోటాలో చిన్నారెడ్డి, అద్దంకి? › 5
- గవర్నర్ కోటాలో కోదండరాం, జాఫర్ జావెద్
- రెండు స్థానాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల